క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ప్రమాదవశాత్తు మరణించిన గొలుగొండ మండలం సిహెచ్.యర్రవరానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పట్నాలు లవ కుశ కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి రూ.2 లక్షలు మంజూరైంది. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అందజేశారు. ఇటీవల లవకుశ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా ఎమ్మెల్యే చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించి అండగా నిలిచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైద్యుడు రామచంద్రరావు మృతికి సంతాపం



నర్సీపట్నం: పట్టణానికి చెందిన వైద్యుడు పెట్ల రామచంద్రరావు(72) మృతికి పలువురు సంతాపం తెలిపారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తన నివాసంలో మృతి చెందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. మంచి వైద్యుడిగా నర్సీపట్నం పరిసర ప్రాంతాల ప్రజల్లో పేరు తెచ్చుకున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలను ఆదుకునే వారు. మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆయన భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. డాక్టర్ రామచంద్రరావు ఇద్దరు కుమారులు వైద్యులుగా స్థిరపడ్డారు.

విద్యుత్ భద్రతపై నిర్లక్ష్యం వద్దు


మాకవరపాలెంలో ర్యాలీ చేస్తున్న విద్యుత్ సిబ్బంది

మాకవరపాలెం: విద్యుత్ భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆ శాఖ ఏఈ బాల కృష్ణ తెలిపారు. విద్యుత్ భద్రతపై సోమవారం స్థానిక సబ్ స్టేషన్ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు సిబ్బందితో కలిసి ప్లకార్డులతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ స్తంభాలు, తీగలను ముట్టుకోవద్దన్నారు. ఎక్కడైనా తీగలు తెగిపడితే వాటిని పట్టుకోకుండా వెంటనే సమాచారం అందించాలన్నారు. వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, గృహ వినియోగదారులు విద్యుత్ భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మైక్ ద్వారా ప్రచారం చేశారు. ఈ ర్యాలీలో విద్యుత్ లైన్‌మెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మాడుగులలో జగనన్నకు చెబుదాం

మాడుగుల: స్థానిక టీటీడీ కల్యాణ మండపం వద్ద కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి ఆధ్వర్యంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం బుధవారం నిర్వహించనున్నట్లు తహసీల్దారు పీవీరత్నం తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపిస్తామన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఖండివరంలో భారీ అన్నసమారాధన


అన్న సమారాధనను ప్రారంభిస్తున్న సుంకర శ్రీనివాసరావు

మాడుగుల రూరల్: అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో చీడికాడ మండలం ఖండివరంలో నవసిద్ధి వినాయకుని వద్ద సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుంకర శ్రీనివాసరావు ప్రారంభించారు. యూత్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ సభ్యులు పాల్గొన్నారు.

కె.జె.పురంలో

మహాత్మా టాలెంట్ యూత్ ఆధ్వర్యంలో కె.జె.పురం కళావేదిక వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న సీనియర్ నాయకుడు సన్యాసిపాత్రుడు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గణేష్


ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వాకర్స్ క్లబ్ ప్రతినిధులు


దిబ్బిడిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

గ్రామ స్వరాజ్యం దిశగా సీఎం పాలన

- ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్
- వాడవాడలా గాంధీజీ జయంతి


నాతవరంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ అప్పలనర్స


చెర్లోపాలెంలో గాంధీజీ జయంతి వేడుకల్లో సినీ నటుడు జోగినాయుడు, తహసీల్దార్ నాయుడు, సర్పంచ్ పైల శిరీష


దేవరాపల్లి: బోయిలకింతాడలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ నాగేంద్ర, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు


మాకవరపాలెం: తామరంలో నివాళులర్పిస్తున్న హరిబాబు, తదితరులు


రోలుగుంట: కొండపాలెంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

నర్సీపట్నం: మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పాలన కొనసాగిస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ దేశానికే ఆదర్శనీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్...

గాంధీ జయంతి పురస్కరించుకుని లయన్స్, నవ్య లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వంద మామిడి, కొబ్బరి మొక్కలు నాటారు. క్లబ్ ప్రతినిధి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.రాఘవేంద్రరావు ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ జి.చిన్నారావు, క్లబ్ అధ్యక్షులు చక్రపాణిరాజు, ఇందిరా, వికాస్ సతీష్, కర్రి రాంగోపాల్, ప్రేమాకర్, సిహెచ్.రామరావు, రఘు, సభ్యులు పాల్గొన్నారు. వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, అడిగర్ల వరహాలనాయుడు, ఏరియా ఆస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ హెచ్.వి.దొర, విశ్రాంత ఎంఈవో నాగేశ్వరరావు ఎన్టీఆర్ స్టేడియంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచారు.

నాతవరం: గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స అన్నారు. సోమవారం నాతవరంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. చెర్లోపాలెంలో రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక క్రియేటివ్ హెడ్ ఎల్. జోగినాయుడు, తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాస్ నాయుడు, పి.కె.గూడెం సచివాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ అగుడు నాగేశ్వరరావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచులు గొలగాని రాణి, పైల శిరీషా, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు చెక్కా ప్రభావతి, కరక రేణుక పాల్గొన్నారు.

దేవరాపల్లి: గాంధీ జయంతి పురస్కరించుకుని వాడ వాడలా మహాత్మునికి ఘన నివాళులర్పించారు. స్థానిక గ్రామ సచివాలయం-1లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, గాలి సూర్యలక్ష్మి పాల్గొన్నారు. బోయిలకింతాడలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబూరావు, ఎస్ఐ డి. నాగేంద్ర ఘన నివాళులర్పించారు. పాల సంఘం అధ్యక్షుడు అన్నం సాంబమూర్తి, స్టూడెంట్ యూనియన్ సభ్యులు దాసరి వెంకటరమణ, బత్తుల శ్రీనివాస్, పడిదెడికెల గోపి, తుంపాల నాగేష్, కడిమి నాగేశ్వరరావు, గొరపల్లి చినరాము పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: చీడికాడ మండలం జైతవరం ఎంపీపీ పాఠశాల వద్ద గాంధీ విగ్రహానికి ఉప సర్పంచ్ ఈర్లె చైతన్య, గ్రామ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వీఆర్వోలు కోడూరు గౌరీశంకర్, కోడూరు శేఖర్‌రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: వడ్డాది మేజర్ పంచాయతీలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం జరిగాయి. దిబ్బిడి, కొమ్మళ్లపూడి, గున్నెంపూడి, తురకలపూడి, సీతయ్యపేట, బంగారుమెట్ట, విజయరామరాజుపేట, రాజాం గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలకు పలు పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రావికమతం: మహాత్ముడి జయంతి గ్రామ గ్రామాన నిర్వహించారు. రావికమతంలో స్నేహ యూత్ సభ్యులు, కొత్తకోటలో ప్రగతి యూత్ సభ్యులు, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, కొత్తకోట పెంటపాటి సూర్యారావు మెమోరియల్ హైస్కూల్‌లో స్థల దాత వారసులు పెంటపాటి రమణాజి, ఉపాధ్యాయులు దొరబాబు, నారాయణరావు, గొంప సర్పంచ్ కంట్రెడ్డి గోవింద్, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు ఆ మహాత్ముడి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

మాడుగుల రూరల్: కె.జె.పురం గాంధీ వీధిలో గాంధీ విగ్రహానికి సర్పంచ్ జామి రమణబాబు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నాయకులు పెంటకోట మాలినాయుడు, దాడి రాము, రాపేట రామకొండలరావు మాస్టర్, కాళ్ల అమ్మతల్లినాయుడు మాస్టరుతోపాటు వీఆర్వీ భీశెట్టి శ్రీనువాసరావు, వార్డు సభ్యులు సూరిశెట్టి గోవిందరాజులు, పి.రాంజీ పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచి, దేశభక్తి గీతాలు ఆలపించారు.

మాడుగుల: స్థానిక గాంధీ పార్కు వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి సుభాష్ చంద్రబోస్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి పెరుమళ్ల వెంకటరావు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, యూత్ క్లబ్ సభ్యురాలు శీలిమంతుల జ్యోతి పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..

స్థానిక వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసవీ క్లబ్ సభ్యులు దేవరాపల్లి శ్రీనివాసరావు, ఎస్.రాంబాబు, వనితా క్లబ్ సభ్యులు పుట్టా మాధవి, స్వాతి పాల్గొన్నారు.

రోలుగుంట: కొండపాలెంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి సర్పంచ్ బంటు లక్ష్మి, మాజీ సర్పంచ్ సూర్య సన్యాసిదేముళ్లు, విగ్రహ నిర్మాణ దాత బంటు వెంకటరమణ ఘన నివాళులర్పించారు. కొవ్వూరులో సర్పంచ్ యర్రంశెట్టి కాంతమ్మ, వెంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షుడు రాజారావు, కొమరవోలులో సర్పంచ్ గొర్లె రమణమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

మాకవరపాలెం: తామరంలో తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, పంచాయతీ కార్యదర్శి బాలదొర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి వర్తక సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ ప్రసాద్, సర్పంచ్ అల్లంపల్లి శిరీష, ఈవో సుదర్శనరావు, పీఏసీఎస్ డైరెక్టర్ ద్వారపురెడ్డి అయ్యన్న, వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణరావు, శ్రీధర్, వర్తక సంఘ ప్రతినిధులు రఘుబాబు, గణేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

కె.కోటపాడు: గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు అన్నారు. చౌడువాడ గ్రామ సచివాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆకుల సాయిప్రసాద్, వారాధి అప్పారావు, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డు మెంబర్లు చల్లా సురేష్, వంటాకు రామునాయుడు, వంటాకు గోవిందరావు, పాల సంఘం మాజీ అధ్యక్షుడు కోమార ఎర్రునాయుడు, మిర్తిపాటి నాగేశ్వరరావు, కండిపల్లి కృష్ణారావు, జాగరపు కన్నంనాయుడు పాల్గొన్నారు. కె.కోటపాడు అయ్యన్న విద్యా సంస్థల్లో డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు.

గొలుగొండ: చీడిగుమ్మలలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, రావణాపల్లిలో ఏఎంసీ చైర్మన్ కొల్లు సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో భవన కార్మికుల ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఇటువంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు.

చోడవరం రూరల్: గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జి.జె.సుందర్ సింగ్, సర్పంచ్ ముత్యాలమ్మ, ఎ.రామచంద్రరావుల ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. ఆశా మాలతి, అంగన్వాడీ ప్రేరక్ పాల్గొన్నారు. స్థానిక వాకర్స్ క్లబ్‌లో గాంధీ, దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాల్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు, ప్రాత రాజశేఖర్, కార్యదర్శి జాజుల జగ్గారావు పాల్గొన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద వాసవీ, వాసవీ వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. వాసవీ ప్రతినిధులు కలగర్ల శేషగిరి రావు, కె.మధు, ఆర్య వైశ్య సంఘం చిన్నసత్రం అధ్యక్షుడు కొల్లూరు మంగరాజు, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు పసుమర్తి వెంకట్, బోగవిల్లి గణేష్, కొల్లూరు మణికుమార్, కేతవరపు రామకృష్ణ పాల్గొన్నారు.


కె.కోటపాడు: చౌడువాడలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న శివాజీరాజు, తదితరులు


దేవరాపల్లిలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి


గవరవరం హైస్కూల్‌లో గాంధీ జయంతి


వాసవీ క్లబ్‌లో గాంధీ జయంతి


కొత్తకోట హైస్కూల్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం


మాడుగుల గాంధీ పార్కు వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న క్లబ్ సభ్యులు


మాడుగులలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు


మాడుగుల: కె.జె.పురంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్


మాడుగుల రూరల్: జైతవరంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఉప సర్పంచ్

అర్హతే ప్రామాణికంగా పింఛన్ల పంపిణీ

వైస్ ఎంపీపీ రాజారామ్


జేడీపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్, సర్పంచ్ కృష్ణమూర్తి


ముకుందపురంలో నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ కర్రి గణేశ్

మాడుగుల: అర్హతే ప్రామాణికంగా రాజకీయాలకతీతంగా ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ తెలిపారు. జమ్మాదేవిపేటలో ఆయన ఏడుగురికి కొత్త పింఛన్లు పంపిణీ చేసి మాట్లాడారు. తెల్లవారే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్లు పంపిణీ చేస్తుండడం దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు. జేడీపేట సచివాలయ పరిధిలో 714 సామాజిక పింఛన్లతోపాటు కొత్తగా ఏడు పింఛన్లు మంజూరైనట్టు తెలిపారు. సర్పంచ్ కొసిరెడ్డి కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి వెచ్చా రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముకుందపురంలో..

మాడుగుల రూరల్: ముకుందపురంలో కొత్త పింఛన్లను సర్పంచ్ కర్రి గణేశ్ సోమవారం పంపిణీ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రజలు ఇచ్చిన వినతి మేరకు 9 మందికి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మంజూరు చేయించారన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు దండి నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి రెడ్డి కవిత, నాయకులు కర్రి నాయుడుబాబు, కన్నంనాయుడు, రాంబుడ్డి ఫణీంద్ర, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

డి. గోటివాడలో

మాడుగుల రూరల్: డి. గోటివాడలో సర్పంచ్ గోకాడ అర్జునరావు నలుగురికి కొత్త పింఛన్లు సోమవారం పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్ గోకాడ అప్పలనాయుడు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నర్సీపట్నం: ఉద్యోగ భద్రత కల్పించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా, కేజీబీవీలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు పి.వెంకట్రావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల వినతి

చోడవరం రూరల్: ఏ.పి కల్లుగీత కార్మిక సంఘం పిలుపు మేరకు లక్కవరంలో కల్లుగీత కార్మికులు నిరసన తెలిపారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఇక్కడ ప్రభుత్వ పాఠశాలలో గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్న వారు తమ డిమాండ్ల పరిష్కారాన్ని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు నడిగట్ల సన్యాసిరావు, కె.బాలాజీ, కె.ప్రసాదు, ఎన్.అప్పలరాజు, నూకరాజు, మదన్‌కుమార్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మహమ్మద్, రక్తదానం చేస్తున్న యువకులు

కొత్తకోట సీఐ మహమ్మద్


రక్తదానం చేస్తున్న రోలుగుంట ఎస్ఐ నాగకార్తీక్

రావికమతం: కొత్తకోటలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. నర్సీపట్నం తాసుబిల్లి ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ప్రారంభించారు. ముందుగా మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమన్నారు. యువత ఎక్కువగా రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఎస్ఐ నాగకార్తీక్ రక్తదానం చేశారు. శాంతి ఆటో యూనియన్, గ్రౌండ్ బాయ్స్, కొత్తకోట ఎంప్లాయిస్ అసోసియేషన్, ఫ్రెండ్స్ ఫర్‌లైఫ్, జై హనుమాన్ సేవా సంఘం, యువకీర్తి యూత్, స్వామి వివేకానంద యూత్, హెల్పింగ్ హేడ్స్ యూత్ సభ్యులు 90 యూనిట్ల రక్తదానం చేశారు. త్వరలోనే అవయువ దాన అవగాహన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష


గుల్లేపల్లిలో బీపీ పరీక్షను చేస్తున్న వైద్య సిబ్బంది

రావికమతం: తోటకూరపాలెంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో వెంకన్నబాబు సోమవారం తెలిపారు. వైద్య బృందం తోపాటు ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేస్తారన్నారు.

కె.కోటపాడు: గుల్లేపల్లిలో ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించారు. బి.పి, సుగర్, రక్తహీనత పరీక్షలతో పాటు పక్షవాతం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్యులతో వైద్యం అందించనున్నట్లు చౌడువాడ పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు తెలిపారు. ఏఎన్ఎం లక్ష్మి పాల్గొన్నారు.

దేవరాపల్లి: కాశీపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించనున్నట్లు దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. లలిత తెలిపారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

రూ.51 లక్షలతో జల్ జీవన్ మిషన్ పనులు


పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ

రోలుగుంట: కొవ్వూరులో తాగునీరు సరఫరా కోసం జల జీవన్ మిషన్ కింద రూ.51 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ కొబ్బరికాయ కొట్టి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తాగునీటి బోర్లు, నీటి పథకాల ద్వారానే కాకుండా జలజీవన్ మిషన్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. తద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేసి తాగునీరు అందించనుందన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంజూరు చేయించిన నిధుల్లో రూ.20 లక్షలతో ట్యాంకు నిర్మాణం, మిగిలిన రూ.31 లక్షలతో ప్రతి ఇంటికి పైపులైను, కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పనులు శరవేగంగా పూర్తి చేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజు తెలిపారు. నాయకులు యర్రంశెట్టి రాజారావు, చందక నూకరాజు పాల్గొన్నారు.